# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# ప్రారంభ పరీక్ష (Pre – Test) – 2012 - 2013

**తరగతి : 7 వ**

**విషయం : తెలుగు** **విద్యార్థి పేరు :**

---

1. కింది పదాలు చదవండి.

   1. కవీంద్రుడు 2. విద్యాలయం 3. ఏకాగ్రత 4. క్షుద్బాధ 5. ఉత్తరీయం

   6. కృతజ్ఞత 7. సంక్షిప్తం 8. తిరునాళ్ళు 9. కల్పవృక్షం

   10. ప్రత్యామ్నాయం.

2. పట్టిక ఆధారంగా వాక్యాలు తయారు చేయండి. చెప్పండి.

| | | |
|---|---|---|
| రవి | కోసం | ఆడుకుంటుంది |
| రమ, లక్ష్మి | తో | మిఠాయిలు తెచ్చింది |
| అమ్మ, వాసు | లో | దాహమేస్తుంది |
| ఎండ | కి | మంచి మార్కులు వచ్చాయి |
| చలి | వల్ల | మాట్లాడుకుంది |
| | | వణుకు పుడుతుంది |

3. కింది ఖాళీలను సరియైన పదాలతో నింపండి.

   (చేయి చేయి, చేబూని, విశాల, భారతదేశం, రోషం

   1. విశాల ....................................... మనది

   2. ప్రజలంతా .............................. హృదయాలతో మెలగాలి

   3. ద్వేషం ................................... తొలగాలి

   4. ప్రేమపతాకం ............................. ఐక్యపథంలో పయనిద్దాం

   5. కూలీ, రైతూ, మేధావి ................................ కలపాలి.

4. కింది పద్యాన్ని చదవండి. పద్య పంక్తులను వరుస క్రమంలో రాయండి.

కోడి కూయంగానే మేలుకొంటి నేను

పూలుగొని తేర నరిగితి పుష్పవనికి

చేతులారంగ నిన్ను పూజించు కొరకు

గంగలో ముని గిదౌత వల్కలము గట్టి

5. కింది గేయాన్ని చదివి భావాన్ని సొంత మాటల్లో చెప్పండి, రాయండి.

విశాల భారతదేశం మనది

హిమాలయాలకు నిలయమిది

ఇలాంటి దేశంలో ప్రజలంతా

విశాల హృదయంతో మెలగాలి

6. కింది పేరా చదవండి. మూడు ప్రశ్నలు తయారు చేయండి.

ధనవంతునికి మనం చేసే మేలు వ్యర్థం. పేదవానికి మేలు చేస్తే ప్రయోజనం కలుగుతుంది. ఎండిపోతున్న చేల మీద మేఘుడు వాన కురిస్తే ఫలితం ఉంటుంది కానీ సముద్రం మీద కురిస్తే ప్రయోజనము ఉండదు.

7. కింది పేరా చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి, రాయండి.

హరికథ అంటే విష్ణు కథ. హరి కథలు భక్తికి సంబంధించినవి. ఆది భట్ల నారాయణ దాసుగారికి, "హరికథాపితామహుడని" పేరు ఉన్నది. ఈ కథ చెప్పే వారిని భాగవతార్ అని, హరిదాసు లని పిలుస్తారు. హరికథ చెప్పేవారు పట్టుపంచె కట్టుకొని నుదుట నామం. మెడలో పూలదండ, చేతిలో చిరుతలు, కాళ్ళకు గజ్జెలు, నడుముకు ఉత్తరీయం బిగించుకుంటారు. "శ్రీమద్రమారమణ గోవిందో హరి" అని కథ ప్రారంభిస్తారు.

1. హరి కథ అంటే ఏమిటి? దేనికి సంబంధించినవి.
2. హరిదాసులను ఏమని పిలుస్తారు.
3. హరి కథా పితామహుడని ఎవరిని పిలుస్తారు?
4. హరికథలు చెప్పే వారి వేషధారణ ఎలా ఉంటుంది.
5. మీకు తెలిసిన కొన్ని కథల పేర్లు చెప్పండి.

8. కింది పేరాను చదవండి. భాషా భాగాలను గుర్తించి పట్టికలో రాయండి.

రామాపురం అనే గ్రామంలో రాము, సోము మంచి స్నేహితులు. వారు మామిడి తోటకు వెళ్ళారు. అక్కడ మామిడి చెట్టెక్కి పండ్లు కోశారు. పండ్లు చాలా తియ్యగా ఉన్నాయి. అక్కడి నుంచి ఇంటికి వచ్చి తమ మిత్రులైన రాజు, వనిత, ఆశ, రాజేష్‌లకు పంచారు. వారందరు ఆ పండ్లు తిని చాలా సంతోషించారు.

| నామవాచకం | సర్వనామం | విశేషణం | క్రియ |
|---|---|---|---|
| | | | |

9. ఉక్తలేఖనం

దీనిలో భాగంగా ఉపాధ్యాయుడు పది పదాలు చెప్పాలి. (అందులో సరళ పదాలు 3, ద్విత్వ పదాలు 3, సంయుక్త పదాలు 2, సంశ్లేష పదాలు 2 ఉండాలి.)

10. కింది పదాలను చదవండి. వాటిని ఉపయోగించి వాక్యాలు రాయండి.

అ. దేశం - భాషలు

ఆ. గురువు - విద్య

ఇ. కర్షకులు - జీవించడం.

11. కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు తెల్పి వాక్యాలు తిరిగి రాయండి.

1. నది తీరాన ఉన్న వృక్షంపై పక్షులు నివసిస్తున్నాయి.
2. సముద్రంలోని ఉదకం త్రాగటానికి ఉపయోగపడదు
3. అడవులను రక్షించాలి.

12. కింది పదాల ఆధారంగా చిన్న చిన్న వాక్యాలతో పేరా రాయండి.

భాగీరథీనది .................... జువ్వి చెట్టు ......................... ముసలి గద్ద ................ గోళ్ళు ....................... దీనావస్థ .................. పక్షులు .................... ఆహారము................ ఉండేవి ......................... ఒక పిల్లి ..................పక్షి పిల్లలను ............ భయంతో ........... అరిచాయి.

13. ఇచ్చిన ఆధారాలతో పేరా రాయండి.




14. మీరు చూసిన ప్రదేశం / సంత గురించి 5 వాక్యాలు రాయండి.

15. మీరు విన్న / చదివిన కథను సొంత మాటల్లో రాయండి.